
వైవీయూ: వైవీయూలో జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ తదితరులు


వైవీయూ: డా. వైఎస్‌ఆర్ ఏఎఫ్‌యూలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య బి. అంజనేయప్రసాద్


కడప అర్బన్: కడప రిమ్స్ ఆసుపత్రిలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


కడప అర్బన్: కడప కేంద్రకారాగారం ఆవరణంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సూపరింటెండెంట్ ప్రకాష్


కడప అర్బన్: కడప ఎస్పీ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎస్పీ అన్బురాజన్

మురిసిన మువ్వన్నెల జెండా

కడప సెవెన్‌రోడ్స్ : స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ విజయరామరాజు తొలుత క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి అనంతరం తన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ గణేష్‌కుమార్, డీఆర్వో గంగాధర్‌గౌడ్, ఏఓ విజయ్‌కుమార్, డ్వామా పీడీ యదుభూషణరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ఆనంద్ నాయక్, బీసీ వెల్ఫేర్ అధికారి డాక్టర్ వి.బ్రహ్మయ్యతోపాటు వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వైవీయూ : ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. వేమల సలీంబాషా జాతీయ పతాకాన్ని ఎగురవే శారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.

- కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కడప ఆఫీసర్స్‌క్లబ్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి యధుభూషణ్‌రెడ్డి, సహాయ కార్యదర్శి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు. కడప నగరం బాలాజీనగర్‌లోని యూత్ హాస్టల్‌లో నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి మణికంఠ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
- జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మైదానంలో స్టెప్ సీఈఓ సి. సాయిగ్రేస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్: కడప నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

- జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రాఘవరెడ్డి, ఇంటర్ ఆర్‌ఐవో కార్యాలయంలో ఆర్‌ఐవో రమణరాజు, కృషి విజ్ఞాన కేంద్రంలో కేవీకే కో ఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య, ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పద్మోదయ, పశువైద్యాధికారి కార్యాలయంలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శారదమ్మ, జిల్లా పశుగణాభివృద్ధిశాఖ కార్యాలయంలో డీఎల్‌డీఏ సంఘం అధ్యక్షుడు రొండా మాధవరెడ్డి, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం కార్యాలయంలో ఆ సంఘం మాజీ అధ్యక్షుడు దండు గోపి, కేఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మలు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.


బైక్‌పై ప్రదర్శన ఇస్తున్న దృశ్యం


ఆకట్టుకున్న విద్యార్థిని వేషధారణ


కడప పోలీస్ పెరేడ్ మైదానంలో స్వాతంత్య్ర వేడుకలు తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కడప అర్బన్: కడప రిమ్స్ ఆవరణంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్, ఎమర్జెన్సీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. సురేశ్వర్‌రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ వై. శ్రీనివాసులు, వైద్యులు, వైద్య సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో వైద్యులకు, వైద్య సిబ్బందికి వివిధ కేటగిరిలలో జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. రిమ్స్ వైద్యకళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ డాక్టర్ టి. శారద, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు దాసరి పాల్గొన్నారు.

- ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గౌరవవందనం చేశారు. ఏఆర్, సివిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కడప కేంద్రకారాగారం ఆవరణంలో సూపరింటెండెంట్ ఐఎన్‌హెచ్ ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌లు ఏ. సాంబశివరావు, జవహర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: ఊటుకూరు జిల్లా ఉప రవాణాశాఖ కమిషనర్ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పోస్టల్ ప్రధాన కార్యాలయంలో కడప డివిజన్ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కడప ఎస్ఈబీ స్టేషన్‌లో సీఐ విశ్వనాథ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. 45వ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్ సచివాలయంలో కార్పొరేటర్ గుత్తిరెడ్డి అంకమ్మ, డివిజన్ ఇన్‌చార్జ్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి జెండాను ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి జెండాను ఆవిష్కరించారు. నగరంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి జి. చంద్ర జెండాను ఆవిష్కరించారు.

కడప కల్చరల్ : సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో వైవీయూ ఉప కులపతి ఆచార్య చింతా సుధాకర్ జాతీయ జెండా ఎగుర వేశారు. వైవీయూ కులసచివులు ఆచార్య వైపీ వెంకట సుబ్బయ్య, బ్రౌన్ కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి, ఆచార్య రమాదేవి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొని జాతీయ గీతం ఆలపించారు.

- జిల్లా గ్రంథాలయ సంస్థలో చైర్మన్ ఎల్.ఉషారాణి జాతీయజెండా ఎగురవేసి పతాక వందనం చేశారు.

– ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ బి.శివశంకర్‌రెడ్డి, సంస్థ సభ్యులు జానమద్ది విజయభాస్కర్, సిబ్బందితో కలిసి జెండాను ఎగురవేశారు.

- లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, ఇంటాక్ కన్వీనర్ కె.చిన్నపరెడ్డి, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన్‌రాజులు ఉమ్మడిగా పాత కలెక్టరేట్‌లోని ఇంటాక్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసి వందనం అర్పించారు. ఆశారేఖ ఫౌండేషన్ చైర్మన్ నెమలిదిన్నె నాగవేణి ఆధ్వర్యంలో అంధులు, బధిర, మూగ విద్యార్థులు వైపీ స్ట్రీట్ వద్దగల గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ప్రదర్శించి జాతిపిత విగ్రహానికి పూలమాలలు అలంకరించారు. స్థానిక బుఖారియా పీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి మగ్దూం బుఖారి, ఇతర పెద్దల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో సంస్థ ప్రతినిధులు రాటాల గోపి, సుబ్బరాయుడు, మోహన్ తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. రాజీవ్‌మార్గ్‌లోని రెడ్డి సేవా సమితి కార్యాలయంలో సంస్థ ప్రతినిధులు రామ సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, లెక్కల కొండారెడ్డి, ఆదినారాయణరెడ్డి, పద్మప్రియ చంద్రారెడ్డి తదితరులు స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. దేవుని కడప ఆలయ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డికి తిరుపతిలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఉత్తమ సేవలకుగాను అవార్డును అందజేశారు. సీఎస్ఐ చర్చిలో బిషప్ ఐజాక్ వరప్రసాద్ దంపతులు జాతీయ జెండాను ఎగురవేసి వందనాలు అర్పించారు. చర్చి కమిటీ పెద్దలు మనోహర్‌బాబు, డేనియల్, ఇతర సభ్యులు ఆధ్వర్యంలో వారు చర్చి ప్రాంగణంలో మొక్కలు నాటారు.

- నజీముల్ అమీన్ పబ్లిక్ హైస్కూలులో ఎంఈఓ ఇర్షాద్ అహ్మద్ జెండా ఎగురవేసి వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద అమీన్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఎండీ నయీమ్‌బాష జాతీయ జెండాను ఎగురవేశారు.


కడప ఎడ్యుకేషన్: డీఈఓ కార్యాలయం వద్ద గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న డీఈఓ


కడప ఎడ్యుకేషన్: మను పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ జెండాతో కళాశాల సిబ్బంది


కడప వైఎస్ఆర్ సర్కిల్: ఉప రవాణాశాఖ కార్యాలయంలో...


కడప వైఎస్ఆర్ సర్కిల్: జిల్లా పోస్టల్ ప్రధాన కార్యాలయంలో..


కడప కల్చరల్ : సీఎస్ఐ చర్చి ఆవరణలో జెండా వేడుకల్లో బిషప్, ఇతర పెద్దలు


కడప కల్చరల్: స్వాతంత్య్ర వేడుకల్లో లయన్స్, ఇంటాక్, రాయలసీమ టూరిజం సంస్థ ప్రతినిధులు


కడప కోటిరెడ్డిసర్కిల్ : రైల్వేస్టేషన్‌లో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్టేషన్ మేనేజర్ డి.నరసింహారెడ్డి


కడప కోటిరెడ్డిసర్కిల్ : బీకేఎం వీధిలో స్వాతంత్య్ర వేడుకలలో స్వర్ణకారులు


కడప ఎడ్యుకేషన్: ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందచేస్తున్న దృశ్యం

ప్రతిభకు పురస్కారం

కడప పోలీస్ పెరేడ్ మైదానంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ చూపిన ఉద్యోగులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.


మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకుంటున్న కలెక్టరేట్ ఉద్యోగులు


కడప ఆర్టీసీ కార్యాలయ ఉద్యోగులు


వ్యవసాయశాఖ ఉద్యోగులు


ఆర్టీసీ ఉద్యోగులు


వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు


అటవీ ఉద్యోగి వి. మల్లికార్జునరెడ్డి


అటవీశాఖ ఉద్యోగులు


డ్వామా ఉద్యోగులు


రిమ్స్ వైద్యులు


గృహనిర్మాణ శాఖ ఉద్యోగులు


మున్సిపల్ ఉద్యోగులు


జైళ్లశాఖ ఉద్యోగులు


జీఎన్ఎస్ఎస్ అధికారి మల్లికార్జునరెడ్డి

మన చిరునవ్వులు.. మహనీయుల త్యాగఫలాలు

– వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్

వైవీయూ : మన చిరునవ్వుల వెనుక ఎందరో మహనీయుల త్యాగాలు ఉన్నాయని, వారందరినీ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం వైవీయూలోని వేమన ప్లేఫీల్డ్స్‌లో స్వాతంత్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ భారీ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మనదేశం అన్ని రంగాల్లో వేగవంతమైన పురోగతిని సాధిస్తోందని, అందులో వైవీయూ భాగస్వామ్యం ఉండేలా చూడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఏఎఫ్‌యూలో..

కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలను నిర్వహించారు. వైస్ చాన్సలర్ ఆచార్య బానోతు అంజనేయప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్య్రం తీసుకురావడంలో పోరాటం చేసిన సమరయోధుల త్యాగాలను గుర్తుచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దార్శనికతతో ఏర్పాటైన విశ్వవిద్యాలయం త్వరలోనే సొంతభవనాలను సమకూర్చుకుంటుందని పేర్కొన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా రక్తదానం చేసిన కళాశాల విద్యార్థులకు వీసీ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప ఆర్టీఓ కార్యాలయంలో ఆర్టీఓ ధర్మచంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ డి.నరసింహారెడ్డి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ సీఐ శ్రీనివాసులు, జీఆర్‌పీఎఫ్ సీఐ నాగార్జున, ఎస్ఐలు రారాజు, రైల్వే అధికారులు జనార్దన్, ఉమర్‌బాషా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

– కడపలోని 48వ డివిజన్ రామరాజుపల్లె సచివాలయంలో అడ్మిన్ హైమావతి, సెక్రటరీలు రోశయ్య, నాగేశ్వర్, మస్తాన్, నిర్మల, వలంటీర్లు రవితేజ, సుధాకర్, జిలానీబాష తదితరులు జెండా వందనంలో పాల్గొన్నారు.

– స్వర్ణకారుల ఆధ్వర్యంలో స్థానిక బీకేఎం స్ట్రీట్‌లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప కార్పొరేషన్ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు అహ్మద్‌ఖాన్, అక్రమ్, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, సంఘం అధ్యక్షులు హిదాయత్ అలీఖాన్, గౌరవాధ్యక్షులు మహేష్ ఆచారి పాల్గొన్నారు.

– బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తల లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బంగారు గంగాదేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందునాగరాజు, ఉపాధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

– కడప తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివరామిరెడ్డి జెండాను ఎగురవేశారు. ఆర్టీసీ ఈడీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎం గోపాల్‌రెడ్డి, ఆర్టీసీ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్‌శ్రీకాంత్‌రెడ్డి, కంట్రోల్ ఆఫ్ స్టోర్స్ హరినాథబాబు, డిప్యూటీ అకౌంట్స్ ఆఫీసర్ రమణారెడ్డి, డిప్యూటీ మెకానికల్ ఇంజనీరు భాస్కర్, డిప్యూటీ చీఫ్ పీఓ గజలక్ష్మి, డిప్యూటీ కమర్షియల్ మేనేజర్ హరిబాబు, విజిలెన్స్ అధికారి రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ భవన్‌లో కడప రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.జీవన్‌చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

– బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యల్లారెడ్డి, కడప పార్లమెంటు కన్వీనర్ బాలకృష్ణ యాదవ్, కడప అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్: 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణరావు కడప నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సమాగ్రిని అందచేశారు. అలాగే హెచ్ఎం పుష్పలత గత సంవత్సరంలో 10వ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 1116 అందచేసింది.